# <u>ప్రధాన మంత్రి USA పర్యటన (జూన్ 7-8, 2016)</u>

మే 20, 2016

US అధ్యక్షుడు, HE Mr. బరాక్ ఒబామా ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది జూన్ 7-8, 2016 లలో వాషింగ్టన్ DC వెళ్లనున్నారు.

భారత్-US ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యము గత రెండు సంవత్సరాలలో ముఖ్యంగా ప్రధాన మంత్రి మోది మరియు ప్రెసిడెంట్ ఒబామా నేతృత్వంలో ధృఢంగా అభివృద్ధి చెందింది. అనేక రంగాలలో అనగా, ఆర్థిక రంగం, ఎనర్జి, పర్యావరణం, రక్షణ మరియు భద్రత రంగాలలో సాధించిన పురోగతిని బలపరచటం మరియు భవిష్యత్తు లో సహకారాన్ని తీవ్రతరం చేయటం ప్రధాన మంత్రి రాబోయే పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

US కాంగ్రెస్ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశ్యించి మాట్లాడవలసిందిగా US హౌస్ ఆఫ్ రెప్రెసెంటేటివ్ స్పీకర్ HE Mr పాల్ ర్యాన్ ప్రధాన మంత్రిని ఆహ్వానించగా, వారు ఆ ఆహ్వానాన్ని మన్నించారు. 2016 లో ఈ గౌరవం అందుకున్న మొదటి విదేశీ నేత ఆయన. భారత్-US వ్యూహాత్మక భాగస్వామ్యానికి గట్టి బలాన్ని US కాంగ్రెస్ అందించగా, US కాంగ్రెస్ లో ఇండియా కాంగ్రెషనల్ కాకస్ అటువంటిదే ఒక పెద్ద గ్రూప్.

ఈ పర్యటనలో, ప్రధాన US కంపెనీల CEO లతో ప్రధాన మంత్రి ముఖాముఖీ జరుపుతారు. మన ఆర్థిక భాగస్వామ్యము యొక్క పూర్తి సామర్ధ్యాన్ని వెలికి తీయడమే రెండు దేశాలకు ముఖ్యమైన ప్రాధాన్యత మరియు ఈ విషయములో సాధించిన పురోగతి పెరుగుతున్న పెట్టుబడులు ప్రతిబింబిస్తున్నాయి.

న్యూ ఢిల్లీ
మే 20, 2016